మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :23 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 28-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## హుస్నాబాద్ అభివృద్ధిపై మంత్రుల కీలక వ్యాఖ్యలు







సిద్ధిపేట: హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహాకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇవాళ(శుక్రవారం) హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడిపండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహాకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ. 82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశాం. రూ. 77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా రూ. 11.50 కోట్లతో నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ -1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ. 500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



### మావోయిస్టు లేఖపై స్పందించిన మంత్రి సీతక్క..!

మావోయిస్టుల పేరుతో ఇటీవలె మంత్రి సీతక్కపై ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. తాజాగా ఆ లేఖపై సీతక్క స్పందించారు. ఆ లేఖలో ములుగులో ఆదివాసీల గెంటివేతపై ఎందుకు మాట్లాడటం లేదు? తెలంగాణలో ఆదివాసీల పరిరక్షణ బాధ్యత సీతక్కదే, ముకేశ్ అంబానీ, గౌతం అదానీల కోసమే జీవో 49. ఆ జీవోతో కుమ్రంభీం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు మాయం కావడం పక్కా! ఆదివాసీల గురించి రాహుల్‌గాంధీ చెప్పున్నదేమిటి?

2లో



### ఫోన్ ట్యాపింగ్.. రోజుకొకరి విచారణ..

హైదరాబాద్, జూన్ 27: దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించుకోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు.

## ఎన్నికల్లో చేసే ప్రసంగాలపై కేసులా?



### ప్రజాప్రతినిధుల కోర్టులో కేసును కొట్టివేయాలి
### హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి తరపు న్యాయవాది వాదనలు

హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): "ఎన్నికల సమయంలో చేసే రాజకీయ ప్రసంగాలపై కూడా కేసులు పెడతారా? ఇది సరికాదు. బీజేపీ ప్రతినిధి కాసం వెంకటేశ్వర్లు పెట్టిన కేసుకు విచారణార్హత లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఎన్నికల సందర్భంలో అన్ని పార్టీల నాయకులు రాజకీయ ప్రసంగాలు చేస్తారని, అది సర్వసాధారణమని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించిన జనజాతర సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎత్తేస్తారని వ్యాఖ్యానించడంతోపాటు అమిత్ షా మాట్లాడినట్లుగా ఉన్న ఫేక్ వీడియోను వైరల్ చేశారంటూ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రేవంత్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె. లక్ష్మణ్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. రేవంత్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి. నిరంజన్‌రెడ్డి వాదించారు. "బీజేపీ ప్రతినిధి కాసం వెంకటేశ్వర్లు దాఖలు చేసిన ప్రైవేటు ఫిర్యాదుకు విచారణార్హత లేదు. ఈ ఫిర్యాదు దాఖలు చేయడానికి ఆయనకు ఎవరు అనుమతి ఇచ్చారు? బీజేపీ నుంచి అధికారికంగా సమాచారం వచ్చిందా? కాసం దాఖలు చేసిన ఫిర్యాదు తప్పుల తడక. దురుద్దేశంతో కూడుకున్నది. రేవంత్‌రెడ్డి ప్రసంగం వల్ల బీజేపీకి పరువునష్టం కలిగిందని నిరూపించడానికి తగిన ముడి సరుకు లేదు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా, ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా మాట్లాడారే తప్ప ముఖ్యమంత్రిగా కాదు. ఎన్నికల సమయంలో చేసిన రాజకీయ ప్రసంగాన్ని ఆధారంగా చేసుకొని ఫిర్యాదు చేశారు. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఆపాదించడం ఉండదు. ఆర్టికల్ 19 ప్రకారం.. మాట్లాడే స్వేచ్ఛలో భాగంగానే రాజకీయాలపై మాట్లాడతారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పెంచుతారని బీజేపీ నేతలూ విమర్శలు గుప్పిస్తుంటారు. అది కూడా పరువునష్టం కిందికే వస్తుందా? అలా అయితే బీజేపీపై చాలా కేసులు పెట్టాల్సి ఉంటుంది. కాబట్టి రాజకీయ నేతలు చేసే ప్రసంగాలను పరువునష్టంగా భావించడం ఉండదు' అని రేవంత్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 2కు వాయిదా పడింది.



### ఫోన్ టాపింగ్ చేసే అధికారం ఎవరిది?

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ముమ్మరం చేశారు సిట్ అధికారులు. ఇప్పటికే పలువురు రాజకీయ నేతల వాంగ్మూలం తీసుకున్నా పోలీసులు. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఫోన్ టాపింగ్ గురించి చర్చ. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక మంది రాజకీయ నాయకులను మొదలుకుని జర్నలిస్టులు, హైకోర్ట న్యాయమూర్తుల ఫోన్లను సైతం టాప్ చేశారంటూ దర్యాప్తు అధికారులు చెబుతున్నారు.

2లో




### హైకోర్టులో జగన్‌కు ఊరట..

గుంటూరు కారు ప్రమాదం కేసులో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ వేసిన పిటిషన్‌పై విచారణను జూలై 1కి వాయిదా వేసింది హైకోర్టు. అప్పటివరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, సింగయ్య మృతికి కారణమైన జగన్ కారును

2లో

## మావోయిస్టు లేఖపై స్పందించిన మంత్రి సీతక్క..!

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు చేస్తున్నదేమిటి? పోడు భూములకు పట్టాలు, రైతుభరోసా ఇవ్వాలంటూ మావోయిస్టు రాష్ట్ర కమిటీ పేరుతో ఒక లేఖ సంచలనం సృష్టించింది. అది నిజంగానే మావోయిస్టులు రాసిన లేఖనా? లేక ఎవరైనా కావాలని తనపై కుట్రతో లేఖను సృష్టించారా అని అనుమానం వ్యక్తం చేస్తూ.. దానిపై నిజం తేలాల్సి ఉందని అన్నారు.ఇంకా మంత్రి మాట్లాడుతూ.. "నాపై మావోయిస్టుల పేరుతో వచ్చిన లేఖ బాధాకరం. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో తొలిసారి ఆదివాసి బిడ్డకు మంత్రి పదవి దక్కితే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. నా పర్సనాలిటీని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారు. అది మావోయిస్టుల లేఖా..? లేక నేనంటే గిట్టని వాళ్లు కుట్ర పూరితంగా సృష్టించిన లేఖా..? అనేది తేలాల్సి ఉంది. ఆ లేఖను ముందుపెట్టి కొందరు నాపై రాజకీయ కక్షను వెళ్లగక్కుతున్నారు. నన్ను ఓడించాలని నాడు వంద కోట్ల వరకు పెట్టారు. నాకు మంత్రి పదవి వచ్చినప్పటినుండి ఎప్పుడు దించాలి అని చూస్తున్నారు. %+ూ% 48ను రద్దు చేయాలని తీర్మానం చేశాం. ప్రతిపక్షంలో పోరాటం.. అధికారంలో సమస్యల పరిష్కారమే నా బాధ్యత. నేను ఒక మహిళను అని కూడా చూడకుండా బాధాకరంగా ప్రచారాలు చేస్తున్నారు. అట్టడుగు వర్గాల కోసమే నా పోరాటం.. ఆరాటం. గత ప్రభుత్వంలో చెట్లకు కట్టేసి కొట్టారు. ఆదివాసి బిడ్డను టార్గెట్ చేసి విమర్శలు చేస్తున్నారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. ఆదివాసీలకు ఎందుకు భూమి ఇవ్వలేదు." అని మంత్రి సీతక్క అన్నారు.

## ఫోన్ టాపింగ్ చేసే అధికారం ఎవరిది?

అసలు నిజంగానే ఇంతమంది ఫోన్లను టాప్ చేసే అధికారం ప్రత్యేక అధికారులకు ఉంటుందా..? ఎవరి అనుమతులు తీసుకొని ఇంత మంది ఫోన్లను ట్యాప్ చేశారు..? అసలు రాష్ట్రంలో సగటు వ్యక్తి ఫోన్ ను టాప్ చేయాలంటే ఇంత సులువుగా చేయొచ్చా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మొన్నటి వరకు అరెస్ట్ అయిన పోలీస్ అధికారులు ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధా కిషన్ రావు, అందరూ కూడా ప్రభాకర్ రావు చెబితేనే తాము ఇదంతా చేశామని చెబుతున్నారు. విదేశాల్లో ఉన్న ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు రానే వచ్చాడు. కానీ ప్రభాకర్ రావు కూడా తన పైఅధికారులు చెప్పినట్లే చేశానంటూ.. మరొకరి మీదికి టాపింగ్ వ్యవహారాన్ని నెట్టేస్తున్నారు. అసలు రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ అధికారం ఎవరికి ఉంటుంది..?

రాష్ట్ర పరిధిలో ఫోన్ టాపింగ్ చేయాలి అంటే టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం నిబంధనలకు లోబడి చేయవచ్చు. టెలిగ్రాఫ్ యాక్ట్ 419%ూ%. ప్రకారం దేశ భద్రతకు ఆటంకం కలిగించే సందర్భాల్లో వారి ఫోన్లను ట్యాప్ చేయవచ్చు. ప్రజల భద్రతకు సంబంధించిన వ్యవహారాల్లో ఆటంకం కలిగించే వ్యక్తుల ఫోన్లను టాప్ చేయవచ్చు. ఇలాంటి ప్రమాదక సందర్భాల్లో కూడా ఒక ఫోన్ నెంబర్‌ను టాప్ చేయాలి అంటే ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 419%ూ% ప్రకారం కొన్ని నియమాలు ఉన్నాయి. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు లేకుండా ఫోన్ టాపింగ్ జరగడం అసాధ్యం. తెలంగాణ ఫోన్ టాపింగ్ వ్యవహారంలో సర్వీస్ ప్రొవైడర్ల నుండి వచ్చిన డేటా ఆధారంగా సిట్ దర్యాప్తు కొనసాగిస్తుంది. అసలు సర్వీస్ ప్రొవైడర్లకి ఏ స్థాయి అధికారులు చెబితే ఫోన్లను టాప్ చేశారో టీవీ9 మీకు క్లియర్ గా వివరిస్తుంది.

## హైకోర్టులో జగన్‌కు ఊరట..

అధికారులు పరిశీలించారు.సింగయ్య మృతి కేసును కొట్టేయాలంటూ వైఎస్ జగన్‌తోపాటు వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజినీ కూడా పిటిషన్లు దాఖలు చేయడంతో అన్నింటినీ కలిపి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విచారించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. అప్పటివరకూ తొందరపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులను కోర్టు ఆదేశించింది.

మరోవైపు పల్నాడు జిల్లా పర్యటనలో వైఎస్ జగన్ ప్రయాణించిన కారును తనిఖీ చేశారు రవాణాశాఖ అధికారులు. జగన్ కారు ఢీకొని వృద్ధుడు సింగయ్య మృతి చెందడంతో.. ఇప్పటికే కారును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో కారు ఫిట్‌నెస్‌ను పరిశీలించారు.

జూన్ 18వ తేదీన వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్లలో పర్యటించారు. ఈ క్రమంలో గుంటూరు సమీపంలో జగన్ కాన్వాయ్ వెళుతోంది. సింగయ్య అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు జగన్ కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు పోలీసులు. వైఎస్ జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిని నిందితులుగా చేర్చారు. ఈ కేసును క్వాష్ చేయాలంటూ వీరంతా వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు.

## బీఎస్పీ వరంగల్ జిల్లా ఇన్చార్జిగా వస్కుల ప్రవీణ్ కుమార్




**కాజీపేట 27 నమస్తే హైదరాబాద్** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట అధ్యక్షులు మంద ప్రభాకర్ బి.యస్.పి వరంగల్ ఇంచార్జ్ గా వస్కుల ప్రవీణ్ కుమార్ ని, నియమించారు. ఈ సందర్భంగా వస్కుల ప్రవీణ్ కుమార్ మాట్లడుతూ, బహుజన ఉద్యమాన్ని మరింత నిబ్బద్దతో నిర్వహిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రామంలో, రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సహు,శనిగరపు రాజు,జిల్లా నాయకులు ,తదితర బహుజన నాయకులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా మహమ్మద్ షఫీ ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అశోక్ నగర్ లో నివాసం ఉంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు స్థాపించిన తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా తనదైన శైలిలో విశేష సేవలు అందించిన మొహమ్మద్ షఫీ గత కొద్ది కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడ్తున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ కవిత గారు తమ ప్రత్యేక చొరవతో కొద్ది రోజుల క్రితం మొహమ్మద్ షఫీకి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించడంలో ఎంతగానో కృషి చేశారు. ఈరోజు తన పుట్టినరోజు సందర్బంగా తను ఎంతగానో ఆరాదించే కవితక్క గారు స్వయంగా వారి ఇంటికి వచ్చి ఆప్యాయంగా షఫీ ని పలకరించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్బంగా మొహమ్మద్ షఫీ మాతాడుతూ నాకు మరో జన్మను ప్రసాధించిన దేవత మా కవితక్క అంటూ భావొద్వేగానికి గురై తన పుట్టినరోజు



సందర్బంగా ఇంటికి రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారికి మా కుటుంబం అంతా జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## బొందుగుల కొండయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బొందుగుల కొండయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బొందుగుల కొండయ్య ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నాయకుల పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ ,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఆనందంలో అన్నదాతలు

### ఏక కాలంలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే..

### ముఖ్యమంత్రి ,మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ) :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవ సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా సందర్భంలో రైతులందరూ ప్రజా ప్రభుత్వం పట్ల హర్షం చేశారు. కేవలం 18 నెలల్లో రైతు రుణమాఫీ రైతు భరోసా పథకాలపై దృష్టి సారించి ప్రజల పేదల పాలిటి పెన్నిధి రథసారధి కనీ విని ఎరగని విధంగా ఎన్నో అద్భుతాల పథకాలతో తెలంగాణ ప్రజల ఆకాంక్ష





మేరకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి లక్ష్యంగా రైతుల కళ్ళల్లో సంబరాలు నింపిన ఎంతోమందికి ఆదర్శ ప్రాయుడుగా తెలంగాణ ప్రజల అభివృద్ధి పాటుపడుతూ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకాకాలంలలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో వానకాలం పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీ హామీల పథకాలకు కోట్లాది ప్రజల కలలు సహకారం చేస్తున్న మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అందడమే లక్ష్యం అని అన్నారు బిఆర్ఎస్ పార్టీ ఎన్నో కుట్రలు చేసిన. ఇందిరమ్మ ఇండ్లు అసలైన లబ్ధిదారులకే పేదవాళ్లకే ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగలించిన డబ్బుతో ఏం చేస్తున్నాడో తెలిస్తే అవాక్కే!

ఇటీవల కాలంలో చాలామంది లగ్జరీ లైఫ్‌ను లీడ్ చేయడం కోసం ఏం చేయడానికైనా సిద్ధపడుతున్నారు. తమకు నచ్చిన జీవితాన్ని గడపాలన్న ఆశలో కొందరు అప్పుల్లో మునిగిపోతుంటే.. మరికొందరు తప్పుడు మార్గాలను ఎంచుకుంటూ జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. ఇలా ఈజీ మనీకోసం అలవాటు పడిన ఓ వ్యక్తి దొంగనాలు చేస్తూ ఏకంగా 26 సార్లు అరెస్టయ్యాడు. చాంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ ఎ. సుధాకర్ ఇచ్చిన వివరాల ప్రకారం .. ఫతేదర్వాజా ప్రాంతానికి చెందిన మహ్మద్ సలీం అలియాస్ సునీల్ శెట్టి ( 51) చిన్నప్పటి నుంచే దొంగతనాలకు పాల్పడుతున్నాడు. చిన్ననాటి నుంచి కుటుంబానికి చెందిన కిరాణా షాప్‌లో పని చేస్తూ.. తన ప్రియురాలితో బయట తిరగాలన్న కోరికతో అదే షాపులో దొంగతనం చేశాడు. ఇది తల్లిదండ్రులకు తెలిసిన తర్వాత ఇంటి నుంచి పారిపోయాడు.. అప్పటి నుంచే ఇలా నగరంలోని పలు చోట్ల దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన డబ్బుతో జల్సాలు సాగిస్తున్నాడు.అయితే 18ఏళ్ల వయసులోనే ఇత్తడి పాత్రల దొంగతనం కేసులో తొలిసారి అరెస్టైన సలీం.. జైలు నుంచి వచ్చాక మళ్లీ దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలానే చేస్తూ.. చేస్తూ దొంగతనాల్లో ఆరితేరాడు. ఇప్పటివరకు హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో 150కి పైగా దొంగతనాలు చేశాడు. అందులో 25సార్లు పోలీసులకు చిక్కాడు. దొంగతనాల ద్వారా వచ్చిన డబ్బుతో ముంబై, అజ్మేర్ వంటి పర్యాటక ప్రాంతాలకు హెలీకాప్టర్‌లో ప్రయాణిస్తూ ఖర్చు జల్సాలు చేసేవాడు.

# ఘట్కేసర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా రాజేష్



ఘట్కేసర్ జూన్ 27 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ కమిషనర్ చంద్రశేఖర్ శాల్వా కప్పి కొత్త కమిషనర్ కి బాధ్యతలు అప్పగించారు. మున్సిపల్ సిబ్బంది నూతన కమిషనర్ కి పూల గుచ్చు ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కవిత యాదవ్ రెవెన్యూ ఆఫీసర్, అబ్దుల్ ముని జూనియర్ అకౌంటెంట్, వార్డ్ ఆఫీసర్లు మధు, శ్రీకాంత్, వెన్నెల, జి అనిత కంప్యూటర్ ఆపరేటర్, బిల్ కలెక్టర్లు జి కృష్ణ, ఉపేందర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భాశం పల్లి సోమక్క మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ భాషా%శీ%పల్లి రమేష్ వారి తల్లి సోమక్క అనారోగ్యంతో శుక్రవారం మరణించింది విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి దయాకర్ రావు మృతి చెందిన సోమక్క మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ జూన్ 27(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (28.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యమనంపేట, ఇస్మాయిలా?న్ గూడ. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్.

పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (28.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1100 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్న నగర్, డాక్టర్ కాలనీ, జీడిమెట్ల ఎక్స్ రోడ్, అరుంధతి కాలనీ, హుడా కార్తికేయ, కాకతీయ నగర్, స్వర్ణగిరి కాలనీ, వైష్ణవి కాలనీ, చౌదరిగుడా విలేజ్. ఉదయం11.00 నుండి 1200 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ ఐ జి, జైపూర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరా నగర్ ఓల్డ్ విలేజ్.

మధ్యాహ్నం 1200 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఇన్ఫోసిస్ హాస్టల్, సెరెనియా హిల్స్, శివాలయం టెంపుల్ ఏరియా ఇన్ పోచారం విలేజ్, పోచారం విలేజ్, అన్న నగర్, డాక్టర్ కాలనీ, విజయ్ సాయి ఎనక్లేవ్. మధ్యాహ్నం 14.00 నుండి 1500 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పిఎన్టి కాలనీ, వెస్ట్ కమల నగర్, విశ్వం విహార్, సుమా రెసిడెన్సి, గురు ఎంక్లేవ్, భగత్ సింగ్ నగర్, అయోధ్య కాలనీ, ఎస్సీ కాలనీ, సాయి నగర్ ఈస్ట్, బాపూజీ నగర్, అరుణోదయ కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెలుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,



ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీ వాసులకు అండగా ఉంటాం


## మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత 20 సంవత్సరాలు నుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న భగత్ సింగ్ కాలనీ వాసుల పోరాటాన్ని గుర్తించి గత ప్రభుత్వంలో పట్టాలు మంజూరు చేసిన విషయం తెలిసిందే.. కాని ప్రస్తుతం మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కోర్టు నుండి వారికి నోటీసులు రావడం దిక్కుతోచని పరిస్థితుల్లో వారు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గారిని కలిసి వారి గోడు విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి అండగా నిలిస్తూ ధైర్యం చెప్పడంతో పాటు న్యాయపోరాటంలో మద్దతుగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మిస్సింగ్




ఘట్కేసర్ జూన్ 27 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో విద్యార్థి మిస్సింగ్ కంప్లైంట్ రిజిస్టర్ అయింది. వివరాల్లోకెళ్తే దినేష్ రెడ్డి (14) తండ్రి వాగేటి మల్లారెడ్డి (42) తన కొడుకు నీ చదువుకోమని మందలించగా ఇంట్లో ఎవరికి చెప్పకుండా 25 జూన్ ఉదయం 9 గంటలకు వెళ్ళాడని, చుట్టుపక్కల బ్రతికిన ఎలాంటి ఆచూకీ తెలియకపోవడంతో, 26 జూన్ రాత్రి 9 గంటలకు పోలీస్ స్టేషన్ కి వచ్చి కొడుకు మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసులు కంప్లైంట్ తీసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని తెలియజేశారు.బాలుడు ఆచూకీ తెలిసినవారు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరని ఎస్ హెచ్ ఓ పరశురాం అన్నారు.

# కొండాపూర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : గచ్చిబౌలి ఔటర్ రిగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ పీజేఆర్ ఫ్లై ఓవర్ ను నేడు మధ్యాహ్నం 3.00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ,జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే , డీసీ ప్రశాంతి సీఈ ప్రాజెక్ట్స్ భాస్కర్ రెడ్డి ,ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముందుగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు సాంత్వన చేకూరునని, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఔటర్ రింగ్ రోడ్కు కనెక్టివిటీని మెరుగుపర్చడమే కాకుండా గచ్చిబౌలి జంక్షన్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ)లో భాగంగాఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శిల్పా లే-ఔట్ స్టేజ్ 2 ఫ్లైఓవర్ లో భాగంగా కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు పూర్తి అయినవి అని, నేడు ప్రారంభోత్సవం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఫ్లై ఓవర్ మొత్తం పొడవు 816 మీటర్లు, వెడల్పు 24 మీటర్ల తో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని %్రూాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు ఏసీ శ్రీ లక్ష్మీ ఈఈ నామ్య డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ ఎస్ఈ శంకర్ నాయక్ డీఈ ఆనంద్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# నేడే తుంగతుర్తి సంత వేలం పాట




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 27:తుంగతుర్తి లో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంతకు నేడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సంత వేలం పాట నిర్వహించనున్నట్లు తుంగతుర్తి గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ దయానందం తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... ఈ వేలం పాట కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు దరఖాస్తు ఫారం తో పాటు లక్ష రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ గాని నగదు డిపాజిట్ జమ చేయవలసి ఉంటుందని అన్నారు. బహిరంగ వేలం జరిగిన అనంతరం అత్యధిక పాట పాడిన వారు పాడిన పాటలో సగం డబ్బులు చెల్లించాలన్నారు.


## కాశ బోయిన నాగేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కాశబోయిన నాగేష్ వారి తండ్రి కాశబోయిన యాదయ్య ఇటీవలే అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది వారినివాసంలో విశ్రాంతి తీసుకుంటుండంగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి యాదయ్యను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకులు పల్ల సుందర్ రం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు టీజేయు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు.

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు ని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా. ఈ సందర్భంగా సిద్దులు కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై టిజెయు పక్షాన నిరంతరం పోరాటం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.



## మత్తుకు బానిసలు కాకండి మీ జీవితాలను పాడు చేసుకోకండి

**నమస్తే హైదరాబాద్ :** న నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో పోలీసులు ఆధ్వర్యంలో మరియు యువత నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎస్సై కైగూరినరేష్ మత్తుకు బానిసలు కాకండి మీ జీవితాలను పాడు చేసుకోకండి. అనే విషయాలపైన తెలియ పరచడం జరిగింది మరియు కొంతమంది వక్తలు మత్తు పదార్ధాలను సేవించడం వల్ల కలిగే ఎటువంటి అనార్ధాల గురించి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## రజకులు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలి తన్నీరు రాంప్రభు



**నమస్తే హైదరాబాద్ :** రజకులు అందరూ ఐక్యత గా ఉండి హక్కుల సాధన కోసం, పోరాడు తూనే తమ రాజ్యాధికా రం కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు లు తన్నీరురాంప్రభుఅన్నారు. సూర్యాపేటజిల్లాతిరుమలగిరిపట్టణం లో శుక్రవారం తిరుమలగిరి మండ లం రజక సంఘం నూతన కమిటీ సన్మానోత్సవ సమావేశంలో తన్నీ రు రాంప్రభు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గంవారు పది లక్షల మంది ఉన్న రాజకీయంగా ఒక్క ఎమ్మెల్యే మా త్రమే ఉన్నారని,జనాభాదామాషా ప్రకారం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒ క రాజ్యసభసభ్యులు,ఒకఎంపీతో పాటు రెండు ఎమ్మెల్సీలు ఉండాల ని తన్నీరు రామ్ ప్రభు అన్నారు. రాష్ట్రంలో రజకులు విద్యా, ఉద్యో గ, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో మన రజక సామాజిక వర్గానికి ప్రాతినిధ్యంఉండా లంటే మనం సంఘటితంగా ఉండి ప్రభు త్వాలపైన పోరాడి హక్కులను సా ధించుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండారాష్ట్రంలోరజకఫెడ రేషన్ చైర్మన్ తోపాటు పాలక మం డలి ఏర్పాటు చేయాలని, రజక సామాజిక వర్గంలో ధీరవీర వనిత, తెలంగాణ సాయుధ పోరాట యో ధురాలు చాకలి ఐలమ్మ పేరు మీ ద జనగామ జిల్లాకు నామకరణం చేయాలని,రజకులకువారియొక్క జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికై న టువంటి మండలకమిటీని బీసీసం క్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనం గా సత్కరించి సన్మానించడం జరి గిందని ఆయన అన్నారు. ఈకార్య క్రమంలో రజక సంఘం తిరుమల గిరి మండల అధ్యక్షులు పులిమా మిడి సోమయ్య,గౌరవ అధ్యక్షులు ఆమనగంటి నరసయ్య,రజక సం ఘం ఉపాధ్యక్షులు వాడపల్లి సో మనర్సయ్య,పులిమాటి వెంకన్న, దామర జల్లయ్య,మండల కోశాధి కారి పోరెల్ల వెంకన్న,ప్ర చారకార్య దర్శినట్టునరస య్య,మడిపెద్దయా కన్న,నల్ల తీగలశేష గిరి,పాలెపువెం కన్న,దామెర నరేష్, పోరెళ్ళ లక్ష్మ య్య, భోనగిరి ముత్తయ్య, మెతు కు అంజయ్య, పులిమామిడిబిక్షం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్య దర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతకింది సోమనారాయణ, సుంకరి కిరణ్, ముద్దంగుల యాదగిరి, తదితరు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల నుండి భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు









**నమస్తే హైదరాబాద్ :** తోరూర్ అర్బన్ మండల శాఖ . బిజెపి మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో తొర్రూర్ మున్సిపాలిటీలో గల సాయి నగర్ కాలనీలో బాలాజీ సేవా సంస్థ వ్యవస్థాపకుడు నరకుట్టి సంతోష్ మరియు సాయి నగర్ కాలనీ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ లేగా రామ్ మోహన్ రెడ్డి సమక్షంలోమాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గంగలో తొక్కిందని నరేంద్ర మోడీ పరిపాలనలోనే ప్రజలకి అభివృద్ధి ఫలాలు చేరుతాయని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమన్ జిల్లా కార్యదర్శి మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్ రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ కుమార్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ పల్లెకుమార్ తొర్రూర్ రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు సీనియర్ నాయకులు మంగళపల్లి యాకన్న రాయపురం రాజ్ కుమార్ నరకుట్టి చలపతి రాజు గంధం రాజు తూర్పాటి సాయి ముఖేష్ సిహెచ్ విజయ్ కుమార్ తూర్పాటి సారయ్య బాలాజీ సంస్థ వ్యవస్థాపకులు నరుకుటి సంతోష్ సతీష్ సాయి గణేష్ తూర్పాటి సాంబ తోపాటి రవళి వెంకటమ్మ కోటేష్ పద్మ సుశాంత్ జానకి రామయ్య సరిత తూర్పాటి సంధ్య తదితరులు పార్టీలో చేరారు

## కష్టం తీరుస్తుందనుకున్నాడు.. కాటికి చేర్చే వరకు తెస్తుందని గమనించలేకపోయాడు..

ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్నాయి. కొందరు కేటుగాళ్లు ఆన్‌లైన్ గేమ్స్ పేరుతో బెట్టింగ్ యాప్స్‌ను క్రియేట్ చేసి వాటి సెలబ్రెటీస్‌లో ప్రమోట్ చేసి ప్రజల్లోకి వదులుతున్నారు. వాటితో ఈజీగా డబ్బు సంపాదించుకోవచ్చు అనకున్న అమాయక జనాలు పెట్టుబడులు పెట్టి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే..ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన రాజయ్య %-% లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి రాజయ్య జమ్మికుంట పట్టణంలో టైలరింగ్ పనులు చేస్తుండగా పెద్ద కుమారుడు అభినవ్ హైదరాబాద్‌లో ఉంటూ సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు అఖిలేష్ బిటెక్ పరీక్షలు రాసి కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో ఇంట్లోనే ఉంది ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. అయితే గురువారం ఓ ఎగ్జామ్ రాసేందుకు అఖిలేష్ హైదరాబాద్ వెళ్లవలసి ఉండగా.. ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. నిద్రలేవగానే ఇంట్లో ఫ్యాన్‌కు కొడుకు వేలాడుతూ ఉండడం చూసి తల్లిదండ్రులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే తలుపులు పగులగొట్టి రూమ్‌లోకి వెళ్లి అఖిలేష్‌ను కిందికి దించగా. అయితే అప్పటికే అఖిలేష్ మృతి చెందాడు. తమ్ముడు మృతిచెందిన విషయం తెలుసుకున్న హైదరాబాద్‌లో ఉంటున్న అన్నయ్య హుటాహుటిన కరీంనగర్‌కు చేరుకున్నాడు. వెంటనే తల్లిదండ్రులను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. తన తమ్ముడి మరణానికి లోన్, బెట్టింగ్ యాప్స్ ఏ కారణమని ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం

**ఆరు నెలల్లో గృహాల నిర్మాణం పూర్తి చేయాలి**
**పండగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేపట్టాలి**
**– డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



నమస్తే హైదరాబాద్ : ప్రజాహితం కోరుతూ అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 2, 13 వ వార్డులలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, వారిలో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచి కార్పొరేట్ వైద్యం అందిస్తూ పేదల వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 900 కోట్లను అందజేసినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తుండగా, ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ జమ చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ పేదల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో లక్షా 86 వేల గృహాలకు 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుండగా, లక్షా 79 వేల గృహాలకు రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజార్ , ఊడేం శ్రీనివాస్ రెడ్డి , సమీర్, గాడి పల్లి శ్రీనివాస్, కన్నా యాదవ్, అరుణ్ కుమార్, అజీముద్దీన్ , హసన్లతో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా మూడవ సారి ఎన్నికైనా కడెం లింగయ్య



నమస్తే హైదరాబాద్ : ‾ తిరుమ లగిరి:గొర్రెలు మేకల పెంపకం దా రుల సంఘం సూర్యాపేట జిల్లా అ ధ్యక్షులుగా మూడవసారిఏకగ్రీవం గా కడెం లింగయ్యఎన్నికయ్యారు. జూన్ ఇరవైఆరవ తేదీనసూర్యాపే ట జిల్లాదురాజ్పల్లిలోని లింగమం తులస్వామిగుట్టపై జరిగినజిఎంపి ఎస్ జిల్లా మహాసభలు అత్యంత ఉత్సాహపూర్వకంగా గొర్రెలమేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభను జయ ప్రదం చేశారు.జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి ఉడుత రవీందర్ పాల్గొని కడెం లింగయ్యను మూడవ సారి జిఎంపిఎస్ సూర్యాపేటజిల్లాఅధ్య క్షునిగా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కడెంలింగయ్యదిసూర్యాపేటజిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరు మలగిరిమునిసిపాలిటీనివాసి.కడెం లింగయ్య చిన్ననాటి నుండే కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షి తుడై సిపిఎం పార్టీ, నాయకుడిగా అదే విధంగా అనేక ప్రజాసంఘాల లో డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారు. ఆయన తిరుమలగిరి గ్రామంలో జన్మించిన లింగయ్య చిన్నవయసులోనేతిరు మలగిరి గ్రామంలో1992నుండి94 వరకు సిపిఎంపార్టీగ్రామశాఖకార్య దర్శిగా,95 నుండి 97 సంవత్సరం వరకు సిఐటియు తుంగతుర్తి డివి జన్ అధ్యక్షుడిగా,సిపిఐఎం పార్టీ తుంగతుర్తి డివిజన్ కమిటీ సభ్యు నిగా 98నుండి99వరకు వ్యవసా య కార్మిక సంఘం డివిజన్ అధ్య క్షుడిగా అనేక భూ పోరాటాలు, ప్ర జా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ,సిపిఎం పార్టీ బలోపేత్తనానికి కృషి చేసినాడు క డెం లింగయ్య.నిరంతరంప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలను పరి ష్కరించాలని ప్రజలు ఎదుర్కొం టున్నటువంటి సమస్యలన్నిటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసు కుపోవటం కోసం ఆందోళనలు, ధర్నాల ద్వారా అనేక పోరాటాలు నిర్వహించినాడు.లింగయ్య1982 సిపిఎం పార్టీ శాఖ సభ్యునిగా చేరి ఆనాటి నుండి ఈనాటి వరకు ఎర్ర జెండాను తన భుజాలపై మోస్తూ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి ఆ సమస్యలన్నిటిని పరిష్కరించేంతవరకు నిరంతరం పోరాటాలు నిర్వహించాడు.అంతే కాదు 2002లోతిరుమలగిరిమండ ల కేంద్రంలోసుందరయ్యకాలనీలో గుడిసెలు వేయించి,కాలనీ ఏర్పా టు చేసి అనేకమంది పేద ప్రజలకు నివాసం ఏర్పాటు చేసి ఆ కాలనీ వాసులకు సుమారు మూడువంద ల మందికి ఇంటిస్థలాలకుపట్టాలు ఇప్పించడం కూడా జరిగింది.ఆనా డు తెలుగుదేశ ప్రభుత్వం పేదప్రజ ల కోసం కొనుగోలు చేసినప్రభుత్వ భూములను పేదలకు పెంచాలని ఇల్లు లేని నిరుపేదలకుఇల్లుఇవ్వా లని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వర్తింపచేయాలని సిపిఎం పార్టీ ప్ర జాసంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు లింగయ్య నిర్వహిం చడం జరిగింది. సూర్యాపేట జిల్లా ఏర్పాటు నుండి సూర్యాపేట జిల్లా జిఎంపిఎస్ అధ్యక్షునిగా, రాష్ట్ర కమిటీసభ్యులుగాకొనసాగుతున్నారు. కడెం లింగయ్య ఎన్నికకు సహకరించినరాష్ట్ర,జిల్లానాయకు లకు,గొర్రెల పెంపకం దారులకు అందరికీ ప్రత్యేకంగా పేరుపేరునా కడెంలింగయ్య ధన్యవాదాలుతెలి యజేశారు.

## అంతేరా కిచెన్ - బార్ మియాపూర్‌లో కొత్త అవుట్‌లెట్ ఆరో బ్రాంచ్‌ను ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్లు విజయ రెడ్డి కోట, నారాయణ రెడ్డి కోట,సామిత్ రెడ్డి కోట....



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్‌లో మంచి తెలుగు వంటకాలకు, ఆహ్లాదకరమైన డైనింగ్ అనుభవాలకు పేరుగాంచిన అంతేరా కిచెన్ %ฉ% బార్, మియాపూర్, మదీనగూడలో తమ ఆరో బ్రాంచ్‌ను అధికారికంగా ప్రారంభించింది... అంతేరా పేరులోనే దాని ప్రత్యేకత ఉంది. ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ... మదీనగూడలోని కొత్త బ్రాంచ్ కూడా ఈ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. ఇక్కడ మూడు తెలుగు ప్రాంతాల ప్రసిద్ధ, ఎన్నో ఏళ్లుగా ఆదరణ పొందుతున్న వంటకాలను ఒకేచోట చేర్చి, ఆధునిక, ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తున్నారు.... సౌమిత్ రెడ్డి మాట్లాడుతూ,మియాపూర్‌కు అంతేరా ను తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉ ందన్నారు. “ఇది కేవలం రెస్టారెంట్ మాత్రమే కాదు. ఇది తెలుగు సంస్కృతిలోకి ఒక ప్రయాణం. ఆహారం కథలు చెప్పే, ప్రతి వంటకం మా మూలాలకు గౌరవం లాంటిదని మేము సృష్టించాం” అని ఆయన వివరించారు...

# భువనగిరికి మహార్దశ

**అభివృద్ధికి నిధులు తెచ్చిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి అభినందనీయ సభ**



నమస్తే హైదరాబాద్ :
భువనగిరికి 28. 60 కోట్లు మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీ కోటి 50 లక్షలు మంజూరు హౌసింగ్ బోర్డ్ కాలనీకి కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేపించిన మన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల తరఫున ధన్యవాదాలు
కృతజ్ఞతలు తెలిపారు
ఈ వచ్చిన నిధులతో కాలనీలో (యూజీడి) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మ్యాన్ హెూల్స్ కట్టడం సిసి రోడ్లు వేయడం కమ్యూనిటీ హాల్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం మూడు షెడ్డుల వద్ద బస్తీ దవాఖాన మహిళా భవనం మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులతో తీర్మానం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిటీ హాల్ లో అభినందన సభ నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ మన హౌసింగ్ బోర్డ్ కాలనీ కోసం కోటి 50 లక్షలు మంజూరు చేపించిన భువనగిరి శాసనసభ్యులు గౌ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల తరఫున అభినందన
కృతజ్ఞతలు తెలిపారు
భువనగిరి అభివృద్ధికి కృషి చేస్తున్న గౌ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న పోత్నక్ ప్రమోద్ కుమార్
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కైరం కొండ వెంకటేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ వార్డ్ అద్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా మాటూరి బాలేశ్వర్ గారు ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు నాకోటి రాము భూపాల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి జిట్టా యాదిరెడ్డి సీనా రెడ్డి సర్వేసం ఆంజనేయులు పాలడుగు శేఖర్ మిత్తింటి భాస్కర్ బింగి భాస్కర్ శేఖర్ రెడ్డి రాజమౌళి బాల మల్లయ్య నరసింహ కవిత మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## జులై 7 న MRPS ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి

**ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**

నమస్తే హైదరాబాద్ : ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు.రాజాపేట మండలంలోని బేగంపేట్, కుర్రారం గ్రామాల్లో ఎమ్మార్పియస్ గ్రామ సమావేశాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ “మంద కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు.ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాలు ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతనమై మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,ఎమ్మార్పియస్ నాయకులు గంపల యాదగిరి మాదిగ,మేడి శ్రీనివాస్ మాదిగ, భూపతి యాదగిరి మాదిగ,వల్లూరి మహేందర్ మాదిగ,చిట్యాల భిక్షపతి మాదిగ,జుకంటి యాదగిరి కురుమ,మేడి ఆనంద్ మాదిగ లు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపులి నాగారం గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండగ కాదు.. పండుగ

వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు



నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు.. గణపురం రాజు ఆధ్వర్యంలో...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్ణొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పెద్దపులి నాగారం గ్రామంలో.. పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో.. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## భద్రత నియమాలు పాటించండి.. ప్రమాదాలు నివారించండి

## రంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ పాండ్య





నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో విద్యుత్ వారాత్సో వాలు భాగంగా తుక్కుగూడ లోని లక్ష్మి గార్డెన్ లో మామిడిపల్లి సబ్ డివిజన్ మీటింగ్ కి రంగారెడ్డి జోన్ సిఈ పాండ్య , రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, కందుకూరు డిఈ గోపాల కృష్ణ , లైన్స్ డిఈ , కన్స్ట్రక్షన్ డి ఈ, ఎడిఈ మామిడి పల్లి శంకర్ , మహేశ్వరం ఏ ఈ, కందుకూరు ఏ ఈ, పహాడిషరీఫ్ ఏ ఈ, బాలాపూర్ ఏ ఈ మామిడిపల్లి సిబ్బంది పాల్గొన్నారు

## ఆక్రమణలు తొలగేదెన్నడో?

జిల్లాలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోపల 70 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్లు అధికారులు గుర్తించినా కూడా ఆక్రమణలకు తొలగించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలకు తొలగించాలని ఇరవైరోజుల క్రితమే జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినా కూడా కిందిస్థాయి అధికారులు తొలగించడంలేదు. చేపల పెంపకం మాత్రం యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు చేపలు పడుతూ మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 20వ తేదీన ఆం?ధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో 'ఎల్లంపల్లిలో భూములు కబ్జా' 200 ఎకరాల్లో చేపల చెరువుల ఏర్పాటు అనే శీర్షికన అక్రమార్కుల అక్రమ బాగోతాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. దీనిపై స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష రెవెన్యూ, నీటిపారుదల, సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో జాయింట్ సర్వేకు ఆదేశించారు. దీంతో నీటిపారుదల శాఖాధికారులు దాదాపు పదిరోజుల పాటు సర్వే చేశారు.

## గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)లో పోష్ మరియు పోక్సో అవగాహన కార్యక్రమం...

నమస్తే హైదరాబాద్ : గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)లో పోష్ మరియు పోక్సో అవగాహన సెషన్ నిర్వహించారు.... ఈ కార్యక్రమం లో 100 మందికి పైగా అథ్లెట్లు,20 మంది కోచ్‌లు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిగ్నిటీ డ్రైవ్ ఫౌండర్ రేనే గ్రేస్ పాల్గొని ప్రసంగించారు....

ఆమె మాట్లాడుతూ,,

క్రీడా రంగంలో గౌరవం మరియు భద్రతను బలపర్చే దిశగా ఒక శక్తివంతమైన అడుగుగా, హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) క్యాంపస్‌లో నేడు పోష్ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్) మరియు పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్సెస్) చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఆమె అభినందించారు....

"సెషన్ ముందుకు సాగుతున్నకొద్దీ ఆ హాల్‌లోని వాతావరణంలో మార్పు స్పష్టంగా కనిపించింది" అని రేనే గ్రేస్ తెలిపారు.

"అనిశ్చితితో ప్రారంభమైన ముఖాభినయాలు, కొద్ది క్షణాల్లోనే ఆలోచనాత్మక ప్రశ్నలుగా, భావోద్వేగాలతో కూడిన సంభాషణలుగా మారాయి. ప్రతి ఒక్కరూ తాము మాత్రమే కాదు, పక్కవారిని కూడా రక్షించాలన్న సంకల్పంతో




బయటపడ్డారు." "మౌనంగా ఉంటూ ఎప్పుడూ గోల్ చేయలేరు" అనే సందేశం అథ్లెట్లలో విశేషంగా ఆకట్టుకుంది.... వారిలో మార్పు కలిగించి, చట్టాన్ని ఒక రక్షణ కవచంగా స్వీకరించి, దుర్ఘటన ఎదురైనా సాటి వ్యక్తికి అండగా నిలవాలని పలువురు అథ్లెట్లు ప్రమాణం చేత ఆమె ప్రమాణం చేయించారు...

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో, అథ్లెట్ల భద్రత పట్ల నిబద్ధత చూపిన ఎస్ ఏ ఐ అసిస్టెంట్ డైరెక్టర్ నిషా విద్యార్థి పాత్రను అందరూ ప్రశంసించారు....

ఈ అవకాశాన్ని కల్పించిన మనోజ్ ఖన్నా కు మరియు ఈ కార్యక్రమానికి వెనుక ఉండి డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ (%ణఙఖీ%) బృందానికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

కేవలం చప్పట్లు మాత్రమే కాకుండా, చట్టాలపై అవగాహనతో పాటు గౌరవం, అనుభూతి, ధైర్యం అనే విలువలతో కూడిన మనోభావాన్ని అథ్లెట్లు సొంతం చేసుకుంటామని అన్నారు...

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం, కందుకూరు 12వ మండల మహాసభ

### సభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో కేంద్రంలో ఎస్విజె కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు , మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు పల్నాటి యాదయ్య, బాలాపూర్ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథులకు హాజరయ్యారు. మహేశ్వరం మండలం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల కార్యదర్శి పి. దేవేందర్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి డి.బ్రహ్మచారి 21 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది.

కందుకూరు మండలం నూతన కమిటీ %ఖ%.రాజు కందుకూరు మండల కార్యదర్శి 9 మంది కౌన్సిల్ సభ్యులు,5 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక చేయడం జరిగింది. కొత్తగా ఎన్నికైన మహేశ్వరం కందుకూరు కార్యదర్శిలకు మహేశ్వరం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి బి దత్తు నాయక్ విప్లవ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## గజ్వేల్ గోదాములపై విజిలెన్స్ అధికారుల దాడులు

కాప్రా నుండి గజ్వేల్ కు తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యం

580 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

అడిషనల్ డిఎస్పి ప్రభాకర్

నమస్తే హైదరాబాద్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం పరిధిలోని ప్రభుత్వ సి ఎస్ సి గోదాం ల వద్ద రెండు లారీలలో నిల్వ ఉన్న సుమారు 580 క్వింటాళ్ల అనుమానిత బియ్యం ను సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు దాడులు చేసి అదుపులో తీసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ రైస్ మిల్లు నుండి అనుమతి లేని రేషన్ బియ్యం గజ్వేల్ గోడౌన్ కు తరలిస్తున్నారని పక్కా సమాచారం తో తనిఖీ చేసి రెండు లారీల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారి వెంకటేష్ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో గోదాముకు వచ్చి పరిశీలించగా రెండు లారీలలో సుమారు 580 క్వింటాళ్ల ఎలాంటి ధ్రువపత్రాలు లేని అనుమానిత బియ్యం ఉందని, వాటికి సంబంధించిన పత్రాలు సరిగ్గ లేనందున వాటిని అనుమానాస్పద బియ్యముగా పరిగణనలోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. లారీల ట్రాక్ షీట్ కు ఏ సి కే నంబర్ మ్యాచ్ కావడం లేదని, పట్టుకున్న బియ్యం





అక్రమ బియ్యమని నిర్ధారనకు వచ్చినట్లయితే దీనికి సంబంధించిన రైస్ మిల్లు పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ తనిఖీల్లో అడిషనల్ డి.ఎస్.పి ప్రభాకర్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారి లక్ష్మారెడ్డి విజిలెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ జంగయ్య సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులు పాల్గొన్నారు.


# తాసిల్దార్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో డ్రగ్స్ పై ర్యాలీ






నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు నియోజకవర్గ హెడ్ కోటర్ పెదకూరపాడు గ్రామంలో మండల తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని డ్రగ్స్ పై విద్యార్థులకు, గ్రామ ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు గ్రామంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, వీఆర్వోలు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఇంకా మండలంలోని వివిధ శాఖలు పాల్గొన్నాయి

# డాక్టర్స్ ను సన్మానించిన గుంజ గంగారావు



నమస్తే హైదరాబాద్ : బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగా నియమితులైన డాక్టర్ కిరణ్, డాక్టర్ దీపికాలను బెల్లంకొండ మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు గురువారం ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మంచి సేవలు అందించాలని ఉత్తమ డాక్టర్స్ గా పేరు తెచ్చుకోవాలని తెలిపారు నిరంతరం హాస్పిటల్ లో సిబ్బంది మండల ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓర్చు రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి, మణికంఠ, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఏసు పదం తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ శ్రీనివాసులు





నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు గ్రామం లోని కాకతీయ కాలేజీలో అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని డ్రగ్స్ మాదకద్రవ్యాలు, గంజాయి, కోకైన్ తదితర మత్తు పదార్థాలపై పెదకూరపాడు, అమరావతి మండలాల ప్రొహిబిషన్, అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రగ్స్ మాదకద్రవ్యాలు గంజాయి కోకైన్ తదితర మత్తు పదార్థాల వాడకం వలన యువత జీవితాలు పాడే పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దలు పిల్లల పట్ల జాగ్రత్త వహించి సరైన మార్గంలో నడిచే విధంగా చూడాలని సిఐ అన్నారు అంతర్జాతీయంగా మనం చూసినట్లయితే డ్రగ్స్ వలన మానసిక ప్రశాంతత, ఒత్తిడి లేక ఎంతమంది జీవితాలు బలైపోయినాయో చూడవచ్చు అన్నారు డ్రగ్స్కు దూరంగా ఉండాలని మనం పాటించి వేరే వాళ్ళకి తెలియ చెప్పాలని సూచించారు తరగతి గదిలో టీచర్లు ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను సరైన దారిలో పెట్టగలిగితే వారి జీవితం మంచి దారిలో ఉ ంటుందని తెలిపారు విద్యార్థుల చేత డ్రగ్స్ వద్దని ప్రమాణం చేయించారు పెదకూరపాడు అమరావతి మండలాలలో డ్రగ్స్ నివారణ చర్యలు చేపట్టినట్టు తెలిపారు ఎవరైనా డ్రగ్స్ వాడినట్టు సమాచారం అందితే చర్యలు కఠినంగా ఉ ంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై హుస్సేన్, సిబ్బంది రవికుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# మార్కాపురం మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త..



నమస్తే హైదరాబాద్ :
ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా ఈనెల 27వ తేదీ అనగా శుక్రవారం శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ఈ ఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ మరియు నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు..

ఇట్లు
డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ
శ్రావణి హాస్పిటల్
మార్కాపురం..
ఫోన్ నెంబర్..08596 222550

# బాల్యవివాహాలు అరికట్టుట..అందరి బాధ్యత

నమస్తే హైదరాబాద్ : చీరాల: చీరాల మండలం గవినివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తోటవారిపాలెం ఐసీడియస్ సెక్టార్ పరిధిలోని కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. శ్రీనివాసరావు పాల్గొని..విద్యార్థులను ఉ ద్దేశించి మాట్లాడారు. బాల్య వివాహం అనేది చట్టరీత్యా నేరమని..బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజలందరూ బాధ్యతను కలిగి ఉ ండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడమే అజెండాగా పెట్టుకొని కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# టీబి వ్యాధిపై అవగాహన కల్గి ఉండాలి .... డాక్టర్ శిరీష

నమస్తే హైదరాబాద్ : పేరాల: టిబి ముక్తి భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం లో భాగంగా గురువారం పట్టణంలోని మరియమ్మ పేట పీహెచ్సీ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష హాజరై మాట్లాడారు. పిహెచ్సిసి పరిధిలో ఉన్న స్లమ్ ఏరియాస్ లోని 60 సంవత్సరాలు పైబడిన వారికి మధుమేహ వ్యాధిగ్రస్తులు, గతంలో టీబీ మందులు వాడిన వారి ఇంటిలో వారికి, దీర్ఘకాలంగా వ్యాధులకు మందులు మింగేవారు తప్పకుండా టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు వారికి అవగాహన కల్పించి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ శ్రీ లక్ష్మీ, హెల్త్ సూపర్వైజర్ బేబమ్మ, ఏఎన్ఎం. కళ్యాణి, శీలమ్మ, ఆశా కార్యకర్తలు బ్యూలా, జ్యోతి, పద్మ, మనో రంజితం, షాహినా, దీవెన కుమారి తదితరులు పాల్గొన్నారు.




# యువత ఆత్మవిశ్వాసంతో సరైన మార్గంలో ఎదగాలి కొమ్మాలపాటి



నమస్తే హైదరాబాద్ : దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి డ్రగ్స్ కి ఎల్లప్పుడూ "నో" చెప్పండి, ఆరోగ్యకరమైన జీవితం వైపు ముందడుగు వేయండి.....

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ..

యువత భవిష్యత్తు కోసం మనందరం కలిసికట్టుగా పని చేయాలి. డ్రగ్స్ లాంటి వ్యసనాలు యువతను మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తున్నాయి.బి ఒకసారి ఈ మాదక ద్రవ్యాలకు బానిసైతే, జీవితమే చీకట్లోకి వెళ్ళిపోతుంది.బి అందుకే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కి చెక్ పెట్టే విధంగా ముందడుగు వేయాలి. కుటుంబాలు, పాఠశాలలు, కళాశాలలు, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ అందరూ కలిసి నిరంతరం అవగాహన కల్పించాలి.

ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువచ్చింది. కానీ చట్టాల కంటే ముందుగా మన సంస్కారం, మన బాధ్యత కలిసివచ్చినప్పుడు మాత్రమే ఈ ప్రమాదాన్ని నిర్మూలించగలము

యువత ఆత్మవిశ్వాసంతో, సరైన మార్గంలో ఎదగాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాను డ్రగ్స్ ఎల్లప్పుడూ 'నో' అని చెప్పండి, ఆరోగ్యకరమైన జీవితం వైపు ముందడుగు వేయండి.బి"

ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించి, సమాజాన్ని మేల్కొలిపేలా చేయాలని కొమ్మాలపాటి శ్రీధర్ ఆకాంక్షించారు.


ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ, నాయకులు తిరుమలకొండ నరసింహారావు, దండా అనీల్ తదితరులు పాల్గొన్నారు..

# సినిమా



## కన్నప్పలో రుద్రగా ప్రభాస్ కంటే ముందు ఆ స్టార్ హీరోను అనుకున్నారా?

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన చిత్ర కన్నప్ప. పరమ శివుడు భక్తుడైన భక్త కన్నప్ప జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్. ఈ సినిమాలో మంచు విష్ణుతో పాటు ప్రభాస్, మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ శరత్ కుమార్, బ్రహ్మానందం, మధుబాల, ముఖేష్ రిషి, , యోగి బాబు, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా (విష్ణు కూతుళ్లు) ఇలా ఎంతో మంది ఈ సినిమాలో నటించారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై మంచు మోహన్ బాబు, మంచు విష్ణు కలిపి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కన్నప్ప సినిమాను నిర్మించారు. సుమారు రూ. 300 కోట్లతో ఈ మూవీని నిర్మించినట్లు తెలుస్తోంది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. సినీ ప్రముఖులు కూడా ఈ సినిమాను చూసి చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఇక సినిమాలో మంచు విష్ణు నటన హైలెట్ గా నిలిచిందంటున్నారు. అలాగే సినిమాలో అరగంట కనిపించినా ప్రభాస్ సీన్స్ కు కూడా ఆడియెన్స్ నుంచి విజిల్స్ పడ్డాయంటున్నారు. ముఖ్యంగా ప్రభాస్, విష్ణుల మధ్య వచ్చే సీన్లు, డైలాగులకు అభిమానుల నుంచి మంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందంటున్నారు. కన్నప్ప సినిమా విజయంలో ప్రభాస్ రుద్ర పాత్ర కూడా హైలెట్ గా నిలిచిందని రివ్యూలు వస్తున్నాయి.కాగా కన్నప్ప సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రకు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికర వార్త వినిపిస్తోంది. కన్నప్ప సినిమాని అనుకున్న సమయంలో చిత్ర బృందం రుద్ర పాత్రలో ప్రభాస్ కంటే ముందు మరొక హీరోను అనుకున్నారట. మంచు విష్ణు కూడా ఆ హీరోనే అనుకున్నారట. అయితే కొంత మంది మాత్రం ప్రభాస్ ను తీసుకుంటే బాగుంటుందని సలహాలు ఇచ్చారట. మరి ప్రభాస్ కాకుండా రుద్ర పాత్ర కోసం విష్ణు ముందుగా అనుకున్న హీరో ఎవరో తెలుసా? అతను మరెవరో కాదు పాన్ ఇండియా స్టార్ హీరో ఎన్టీఆర్. అయితే మోహన్ బాబుతో పాటు చాలా మంది విష్ణుకు ప్రభాస్ పేరును సూచించారట. దీంతో విష్ణు వెంటనే ప్రభాస్ తో మాట్లాడి ఒప్పించారట. అయితే ఇందులో నిజమెంతుంతో తెలియదు కానీ రుద్ర పాత్రకు ప్రభాస్ పర్ఫెక్ట్ గా సూటయ్యాడని అభిమానులు చెబుతున్నారు. మొత్తానికి కన్నప్ప సినిమా మంచు అభిమానులకు మాత్రమే కాదు ప్రభాస్ అభిమానులకు కూడా మంచి వినోదాన్ని అందిస్తోందని చెప్పాలి.



## ఈ పండ్లు పాలతో కలిపి తింటున్నారా? శరీరంలో విషమే.. జాగ్రత్త!



ఉదయం ఆరోగ్యకరమైన అల్పాహారం కోసం మీరు ఒక గ్లాసు పాలతో కొన్ని పండ్లను తినవచ్చు. ఇది శరీరానికి శక్తిని ఇస్తుందని అనుకుంటారు. కానీ కొన్ని పండ్లు పాలతో తింటే శరీరంలో విషాన్ని వ్యాపిస్తాయని మీకు తెలుసా? ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రయత్నంలో ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. మరి పాలతో ఏయే పండ్లు తింటే శరీరానికి విషంగా మారుతాయో తెలుసుకుందాం.అరటిపండు: పాలు, అరటిపండు షేక్ పిల్లలు, పెద్దలలో బాగా ప్రాచుర్యం పొందింది. కానీ ఆయుర్వేదం ప్రకారం.. అరటిపండు, పాలు కలిపి శరీరంలో విషాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల అలెర్జీలు, సైనస్, దగ్గు, జీర్ణ సమస్యలు వస్తాయి.నారింజ, నిమ్మ, తీపి నిమ్మ: సిట్రస్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. పాలతో కలిపి తింటే మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల కడుపులో గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం ఏర్పడతాయి.

స్ట్రాబెర్రీలు, కివి: ఈ పండ్లు రుచిగా, ఆరోగ్యంగా కనిపిస్తాయి. కానీ వీటిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడుతుంది. ఇవి శరీరంలో ఆమ్లత్వం, అలెర్జీల ప్రమాదాన్ని పెంచుతాయి.

అనాస పండు: పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది పాల ప్రోటీన్ కేసైన్‌తో కలిసి శరీరంలో విషాన్ని ఏర్పరుస్తుంది. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, కడుపు నొప్పి లేదా వాంతులు వస్తాయి.ఇలా ఎందుకు జరుగుతుంది?రీనా 28 ఏళ్ల ఉద్యోగి. ఆమె ఫిట్‌నెస్ కోసం ప్రతి ఉదయం అరటిపండు, మిల్క్ షేక్ తీసుకునేది. కొన్ని రోజుల తర్వాత ఆమెకు కడుపులో భారం, తలనొప్పి, అలెర్జీ వంటి సమస్యలు రావడం మొదలయ్యాయి. ఆమె వైద్యుడిని సంప్రదించినప్పుడు ఇదంతా ఆహార కలయిక వల్ల జరిగిందని ఆమెకు తెలిసింది. అప్పుడు ఆరోగ్యకరమైన వాటిని కూడా కలిపి తింటే హానికరం అవుతుందని ఆమె అర్థం చేసుకుంది. పాలలో ఇలాంటి పండ్లు తీసుకోవడం వల్ల జరిగిందని డాక్టర్ ద్వారా తెలుసుకుంది. పాలు సరైన మార్గంలో తీసుకోవడం:బాదం, వాల్‌నట్స్ లేదా ఖర్జూరం వంటి డ్రై ఫ్రూట్స్‌ను పాలతో కలిపి మాత్రమే తీసుకోండి.ఁండ్లు తినడానికి, పాలు తాగడానికి మధ్య కనీసం 1 గంట సమయం ఉండాలి.సిట్రస్ పండ్లను పాలతో ఎప్పుడూ తినకండి.

## రూ.20కే రెండు లక్షల బీమా.. కేంద్రం అందించే ఆ పాలసీ గురించి తెలుసా?



ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) అనేది భారతదేశంలోని శ్రామిక జనాభాకు సరసమైన ఆర్థిక రక్షణను అందించే లక్ష్యంతో ప్రభుత్వ మద్దతుతో కూడిన ప్రమాద బీమా పథకంగా మారింది. 2015లో ప్రారంభించిన ఈ పథకంలో నమోదులో 443 శాతం వృద్ధి నమోదై, మార్చి 2016లో 9.40 కోట్ల నుంచి ఏప్రిల్ 2025 నాటికి 51.06 కోట్లకు పెరిగిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పీఎంఎస్‌బీవై చాలా తక్కువ ఖర్చుతో ప్రమాద బీమా కవరేజీని అందిస్తుంది. ప్రీమియం సంవత్సరానికి కేవలం రూ. 20గా ఉంది. ప్రమాదవశాత్తు మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షలు బీమా వస్తుంది. అలాగే పాక్షిక శాశ్వత వైకల్యానికి లక్ష రూపాయలు పొందవచ్చు. అధిక బీమా ప్రీమియంలు చెల్లించలేని ఆర్థికంగా బలహీన వర్గాలకు ఈ పథకం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఈ పథకానికి 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. అలగే బ్యాంకు లేదా పోస్టాఫీసులో పొదుపు ఖాతాను కలిగి ఉండాలి. వారి ఖాతా నుండి ప్రీమియం యొక్క ఆటో–డెబిట్ కోసం సమ్మతిని ఇస్తుంది. ఈ పాలసీ ఏటా పునరుద్ధరిస్తారు. ఖాతాదారుడి లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా నుండి ప్రతి సంవత్సరం ప్రీమియం ఆటోమెటిక్‌గా కట్ అవుతుంది. భారత పౌరులు ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ రెండింటిలోనూ దరఖాస్తు చేసుకోవచ్చు.మీరు పొదుపు ఖాతా కలిగి ఉన్న మీ బ్యాంకు శాఖ లేదా పోస్టాఫీసును సందర్శించాలి. పీఎంఎస్‌బీవై ఫారమ్ కోసం అడగాలి. మీ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా %షషష.యిఅంబతీఖనెంష్ట్రు.స్రశీజ.అఅ% నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, నామినీ పేరు, సంబంధం, ఖాతా నంబర్ వంటి మీ వ్యక్తిగత వివరాలను పూరించాలి. రూ. 20 ప్రీమియం ఆటో డెబిట్ కోసం ఫారమ్‌ను అందించాలి. ఖాతాదారులు ఆన్‌లైన్ ద్వారా కూడా ఈ స్కీమ్‌ను తీసుకోవచ్చు. మీ బ్యాంక్ నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి, బీమా లేదా సేవల కింద పీఎంఎస్‌బైవైను ఎంచుకోవాలి. అక్కడ వచ్చే సూచనలను అనుసరించండి, ఆటో–డెబిట్ సమ్మతిని ఇవ్వాలి. అంతే మీ పథకం యాక్టివ్ అవతుంది. పీఎంఎస్‌బీవైను ప్రభుత్వ మరియు ప్రైవేట్ బీమా కంపెనీలు, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు సహకార బ్యాంకులతో కలిసి అందిస్తున్నాయి. ప్రభుత్వం క్రమం తప్పకుండా క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లను పర్యవేక్షిస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా సంస్థల సహాయంతో ఫిర్యాదులను పరిష్కరిస్తుంది. పీఎంఎస్‌బీవై అనేది అందరికీ ఆర్థిక, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగమని నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న నమోదులు కేవలం అవగాహనతో సాధ్యమైందని వివరిస్తున్నారు.

## ఇంగ్లాండ్‌లో వైభవ్ మరణశాసనం.. కేవలం 19 బంతుల్లోనే.!




వైభవ్ సూర్యవంశీ తుఫాను ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ జట్టును బెంబేలెత్తించింది. %ఖూా% 2025లో అంతర్జాతీయ స్థాయి బౌలర్లను ఓ ఆట ఆడుకున్న వైభవ్.. ఇప్పుడు ఇంగ్లాండ్ అండర్–19 జట్టుతో జరుగుతోన్న యూత్ %ాణ×% సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాడు. సిక్సర్లు, ఫోర్లతో రచ్చచేశాడు. వైభవ్ 19 బంతుల్లో తన తుఫాను ఇన్నింగ్స్‌లో 48 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే లాంటి విధ్వంసకర బ్యాట్స్‌మెన్లు గత కొన్ని నెలలుగా దేశీయ క్రికెట్ నుంచి అండర్–19 క్రికెట్ వరకు, ఆపై ఐపీఎల్ 2025లో తమ బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించారు. ముఖ్యంగా ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా సెంచరీ చేసి వైభవ్ రికార్డుల్లోకి ఎక్కాడు.జూన్ 27వ తేదీ శుక్రవారం ఇంగ్లాండ్ హొవ్‌లోని సస్సెక్స్ కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో.. ఇంగ్లాండ్ అండర్–19 జట్టు కేవలం 174 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత వైభవ్ టీమ్ ఇండియాకు తుఫాను ఆరంభం ఇచ్చాడు. ఈ యువ బ్యాట్స్‌మెన్ తన మొదటి సిక్స్‌గా బాదాడు. దీని తర్వాత వైభవ్ సిక్సర్లు, ఫోర్లలో మాత్రమే పరుగులు సాధించడం విశేషం. ముఖ్యంగా ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో వైభవ్ 3 సిక్సర్లు బాదాడు. ఆ ఓవర్ చివరి రెండు బంతుల్లో వరుసగా 2 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ తన అర్ధసెంచరీ వైపు సాగుతుండగా.. ఎనిమిదో ఓవర్‌లో స్పిన్నర్ వేసిన బంతిని భారీ షాట్ ఆడబోయి.. పెవిలియన్ చేరాడు వైభవ్. మొత్తం మీద వైభవ్ ఇన్నింగ్స్‌లో కేవలం 19 బంతుల్లో 5 సిక్సర్లు, 3 ఫోర్లు కొట్టి 48 పరుగులు చేశాడు. అంటే అతడు బౌండరీల రూపంలో ఏకంగా 42 పరుగులు చేశాడు. కాగా, ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ విరాట్ జెర్సీ నెంబర్ 18 ధరించిన విషయం తెలిసిందే.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..